

సాయిబాబా విగ్రహ ప్రతిష్ఠాపన పూజలు చేస్తున్న మంత్రి ఎర్రబెల్లి

## సంస్కృతీ సంప్రదాయాలు పరిఢవిల్లాలి

- పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు
- మల్లంపల్లిలో సాయిబాబా విగ్రహ ప్రతిష్ఠాపన
- బాబా మందిరాన్ని ప్రారంభించిన ఎర్రబెల్లి

పాలకుర్తి రూరల్, అక్టోబర్ 27: గ్రామాల్లో సంస్కృతీ సంప్రదాయాలు పరిఢవిల్లాలని, ప్రతి ఒక్కరూ భక్తి మార్గాన్ని అనుసరించాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, నీటిసరఫరాల శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. శుక్రవారం మండలంలోని మల్లంపల్లిలో సద్గురు సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సలువోజు చంద్రమౌళి దంపతులు నిర్మించిన సద్గురు సేవా సత్సంగ్ మందిరంలో షిర్డీ సాయిబాబా విగ్రహ ప్రతిష్ఠాపన పూజల్లో మంత్రి దయాకర్‌రావు, ఉషా దంపతులు పాల్గొన్నారు. ఆలయాన్ని ప్రారంభించారు. మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో యాదాద్రి దేదీప్యమానంగా వెలుగుతోందన్నారు. సీఎం కేసీఆర్ ఆలయాలతోపాటు పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేశామన్నారు. ఆధ్యాత్మికతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని చెప్పారు. పాలకుర్తి నియోజకవర్గంలో తాను ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. చేసిన పుణ్యం మనతోపాటు పిల్లలకు దక్కుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాలని సూచించారు. ప్రజలు సుఖశాంతులతో పాడి పంటలతో చల్లగా ఉండాలని కాంక్షించారు. గ్రామాల్లో జరిగే మంచి పనులకు సేవా కార్యక్రమాలకు దాతలు ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో గురువు డాక్టర్ సెలువోజు చంద్రమౌళి, చంద్రకళ హేమలతాదేవి, ఎంపీపీ నల్లా నాగిరెడ్డి, జడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాసరావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, మండల రైతు బంధు కో ఆర్డినేటర్ వీరమనేని యాకాంతరావు, జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు ఎండీ మదార్, సర్పంచ్ గిరగాని హేమలత కుమారస్వామి, ఎంపీటీసీ గుగులోత్ వసంత జుమ్మిలాల్, పోశాల వెంకన్న, గర్వందుల మల్లేశ్, రామగిరి దామోదర్, సంపత్ శ్రీపాల్‌రెడ్డి, పుర్మ రఘుపాల్‌రెడ్డి, గర్వందుల మధు, మాశెట్టి రమేశ్ పాల్గొన్నారు.

# ఆత్మీయ సమావేశాన్ని సక్సెస్ చేయండి

- స్టేషన్‌ఘన్‌పూర్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కడియం శ్రీహరి
- ముఖ్య అతిథిగా హాజరు కానున్న మంత్రి హరీశ్‌రావు
- స్టేషన్‌ఘన్‌పూర్‌లో పార్టీ ఆఫీస్ ప్రారంభోత్సవం

స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 27 : నియోజకవర్గ కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయ వద్ద శనివారం జరిగే ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ నియోజకవర్గ అభ్యర్థి కడియం శ్రీహరి పిలుపునిచ్చారు. శుక్రవారం రాత్రి ఏర్పాట్లు, హెలిప్యాడ్‌ను పార్టీ శ్రేణులతో కలిసి కడియం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ శనివారం సాయంత్రం 3గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు నిర్వహించే ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథిగా మంత్రి హరీశ్‌రావుతోపాటు జిల్లా మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, సత్యవతి రాథోడ్, మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్, ఎమ్మెల్యే రాజయ్య, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, చీఫ్ విప్ వినయ్‌భాస్కర్, ఎంపీ పసునూరి దయాకర్, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేశ్, పార్టీ జనగామ జిల్లా అధ్యక్షుడు పాగాల సంపత్‌రెడ్డి, కుడా చైర్మన్ సుందర్ రాజు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎడవెల్లి కృష్ణారెడ్డి, మేయర్ గుండు సుధారాణి హాజరవుతారని తెలిపారు. మంత్రి హరీశ్‌రావు హెలికాప్టర్‌లో వచ్చి, తొలుత ఎమ్మెల్యే రాజయ్య ఇంటికివెళ్లి తేనీటి విందు చేసి, ఆయనతో కలిసి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. అనంతరం ఆత్మీయ సమావేశం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ మండల, గ్రామ అధ్యక్షులు, మాజీ ప్రజాప్రతినిధులు, బూత్ కమిటీ కన్వీనర్లు, బూత్ కమిటీ సభ్యులు, క్లస్టర్ ఇన్‌చార్జిలు, ప్రతి బూత్ కమిటీ నుంచి తరలిరావాలని కోరారు. నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగురవేసేందుకు ప్రచారం మరింత ఉధృతం చేయాలన్నారు.

### కేసీఆర్ పాలనలో సంక్షేమం

సీఎం కేసీఆర్ పాలనలో అధిక నిధులు కేటాయించి దేవాదుల పనులు చేపట్టి నియోజకవర్గంలోని రిజర్వాయర్లను నింపి రెండు పంటలకు సాగునీరు, 24 గంటల ఉచిత కరెంటు, రైతుబంధు, రైతుబీమా, కల్యాణలక్ష్మి, వడ్లను ప్రభుత్వమే కొనుగోలు చేయడం ప్రజలకు తెలుసని, వారు బీఆర్ఎస్‌పై విశ్వాసంతో ఉన్నారని, బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు.



ఆత్మీయ సమావేశం ఏర్పాట్లను పరిశీలిస్తున్న కడియం శ్రీహరి

### అక్కడ పథకాల అమలు ఏదీ?

తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాలు కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అమలు కావడం లేదని, మరి ఆ పార్టీల నాయకులు తెలంగాణలో అమలు చేస్తామని చెప్పడం ప్రజల చెవిలో పూలు పెట్టడమేనని కడియం ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అంటే దోచుకోవడం, దాచుకోవడమని, కర్ణాటకలో కరెంట్ లేక రైతులు ఎండిన పంటలతో ధర్నాలు, రాస్తారోకోలు చేస్తున్నారని, కేసీఆర్ పాలనలో ఇప్పటివరకు రైతులు ధర్నాలు చేసిన దాఖలాలు లేవన్నారు. ఏసీపీ శ్రీనివాస్‌రావు, సీఐ సట్ల రాజు, ఎస్సైలు నాగరాజు, హరికృష్ణ, బీఆర్ఎస్ నాయకులతో కలిసి హెలిప్యాడ్‌ను పరిశీలించారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎడవెల్లి కృష్ణారెడ్డి, మండల వైస్ ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా నాయకులు నరేందర్‌రెడ్డి, బెలిదె వెంకన్న, పార్టీ మండల మాజీ అధ్యక్షుడు గట్టు రమేశ్, బూర్ల శంకర్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు పోగుల సారంగపాణి, మామిడాల లింగారెడ్డి, మాజీ సర్పంచ్ ఇల్లందుల ప్రతాప్, ఎంపీటీసీలు రజాక్ యాదవ్, గన్ను నర్సింహులు, గుర్రం రాజు, మార్కెట్ వైస్ చైర్మన్ చందర్ రెడ్డి, తోట సత్యం, తెల్లాకుల రామకృష్ణ, ఎల్మకంటి నాగరాజు, జీడి ప్రసాద్, జోగు కుమారస్వామి, కొంతం శ్రీనివాస్, సున్నం యాదగిరి, మంద రమేశ్, వెంకటస్వామి, రమేశ్ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో బీజేపీ నాయకుల చేరిక

జఫర్‌గఢ్: బీజేపీ నాయకులు శుక్రవారం హనుమకొండలోని కడియం క్యాంప్ కార్యాలయంలో బీఆర్ఎస్‌లో చేరారు. స్టేషన్ ఘన్‌పూర్ ఏఎంసీ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు అన్నం బ్రహ్మారెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ నుంచి బీఆర్ఎస్‌లో చేరగా ఎమ్మెల్సీ, స్టేషన్‌ఘన్‌పూర్ బీఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి గులాబీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. బీఆర్ఎస్‌లో చేరిన తమ్మడపల్లి(జి)కి చెందిన బీజేపీ ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు పందిబోయిన యాదగిరి, బీజేపీ సీనియర్ నాయకులు, మాజీ వార్డు సభ్యుడు పాక రాములు, అన్నెపు రామస్వామి, బీజేపీ



కడియం సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ నాయకులు

గ్రామశాఖ ఉపాధ్యక్షుడు గుండెబోయిన సురేశ్ సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరామన్నారు. కడియం గెలుపు కోసం పాటుపడుతామని తెలిపారు.

# ‘మల్లన్న’ ఆశీస్సులతో జనగామ సమగ్రాభివృద్ధి

- మాట తప్పని మహనీయుడు సీఎం కేసీఆర్
- ప్రజల ఆకాంక్షల మేరకు చేర్యాల రెవెన్యూ డివిజన్
- దివ్యక్షేత్రంగా కొమురవెల్లి మల్లన్న క్షేత్రం
- ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ జనగామ అభ్యర్థి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి
- కొమురవెల్లి మండలంలో విస్తృత ప్రచారం

చేర్యాల/కొమురవెల్లి, అక్టోబర్ 27 : తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీక అయిన కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆశీస్సులతో జనగామ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలను సమగ్రాభివృద్ధి చేయడమే లక్ష్యమని ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ జనగామ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలం రసూలబాద్, అయినాపూర్, తపాస్‌పల్లి, పోసాన్‌పల్లి, గురువన్నపేట గ్రామాల్లో ఆప్కో రాష్ట్ర మాజీ చైర్మన్ మండల శ్రీరాములు, ఏఎంసీ చైర్మన్ సుంకరి మల్లేశంగౌడ్, ఎంపీపీ తలారీ కీర్తనా కిషన్, జడ్పీటీసీ సిలువేరు సిద్దప్ప, మండల అధ్యక్షుడు గీస భిక్షపతితో కలిసి ఆయన విస్తృత ప్రచారం నిర్వహించారు. ప్రచారం నిర్వహించేందుకు గ్రామాలకు వచ్చిన బీఆర్ఎస్ అభ్యర్థి పల్లాకు మహిళలు బతుకమ్మ, బోనాలు, మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పల్లా మాట్లాడుతూ తెలంగాణ తీసుకొచ్చిన ధీరుడు సీఎం కేసీఆర్ చెప్పిందే చేస్తాడని, ఎన్నికల కోసం మాయమాటలు చెప్పి ప్రజలను మోసం చేసి ఓట్లు వేయించుకునే సంస్కృతి బీఆర్ఎస్ పార్టీకి లేదన్నారు. సీఎం కేసీఆర్ ప్రకటించిన మ్యానిఫెస్టోలో అన్నివర్గాలకు సమన్యాయం చేసేలా అంశాలు ఉన్నాయని, పెన్షన్ రాని మహిళలు బాధపడొద్దని, సౌభాగ్యలక్ష్మి పథకం ద్వారా ప్రతి నెల రూ.3వేలు ఇవ్వనున్నారని, రూ.400లకే గ్యాస్ సిలిండర్ సరఫరా చేయనున్నట్లు తెలిపారు. 2014, 2018 అసెంబ్లీ ఎన్నికల్లో సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలను నెరవేర్చాడని, తాజాగా ప్రకటించిన మ్యానిఫెస్టోలో పొందుపర్చిన ప్రతి హామీని తప్పక నెరవేరుస్తాడన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలను మరోసారి మోసం చేసేందుకు ఆరు గ్యారెంటీలను ప్రకటించిందని, అసలు కాంగ్రెస్ పార్టీకే గ్యారంటీ లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కర్ణాటక ప్రజలను మోసం చేసిందని, అక్కడ ప్రజలు తెలంగాణకు వచ్చి కాంగ్రెస్ పార్టీ వైఖరిని నిరసిస్తూ ధర్నాలు చేస్తున్నట్లు తెలిపారు. 3గంటల కరెంట్ ఇస్తామంటున్న కాంగ్రెస్ పార్టీ కావాలో, 24గంటల కరెంట్ ఇస్తున్న సీఎం కేసీఆర్ పార్టీ బీఆర్ఎస్ కావాలో ప్రజలు ఒక్కసారి ఆలోచించుకోవాలన్నారు. ఏటా సంపద పెంచి ప్రజలకు వివిధ పథకాల ద్వారా ప్రయోజనం చేకూరుస్తున్న సీఎం కేసీఆర్‌ను, బీఆర్ఎస్ పార్టీని ఆదరించాలన్నారు.



తపాస్‌పల్లిలో పల్లాకు గజమాలతో స్వాగతం పలుకుతున్న పార్టీ శ్రేణులు

### గెలిపిస్తే 24గంటలు పనిచేస్తా

తనను గెలిపిస్తే ఐదేండ్లపాటు ప్రజల అభ్యున్నతి కోసం 24గంటలు పనిచేస్తానని పల్లా అన్నారు. సీఎం కేసీఆర్ ప్రకటించిన మ్యానిఫెస్టోను కార్యకర్తలు ప్రతి గడగడపకు ప్రచారం చేయాలని కోరారు. మల్లన్న క్షేత్రం రానున్న రోజుల్లో దివ్యక్షేత్రంగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు, ధూళిమిట్ట మండలాల ప్రజల ఆకాంక్షల మేరకు సీఎం కేసీఆర్ చేర్యాలను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కొమురవెల్లి మండలం తపాస్‌పల్లి రిజర్వాయర్‌ను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతానన్నారు. ఈ ప్రాంతంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు కృషి చేస్తానని, దీంతో యువతకు ఉపాధి కలుగుతుందన్నారు. కొమురవెల్లి మండలంలోని అన్ని గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారం తనదని, బీఆర్ఎస్ పార్టీకి ఓట్లు వేయించే బాధ్యత మీదన్నారు. సర్పంచ్‌లు పచ్చిమడ్ల స్వామిగౌడ్, లకుడపోయిన పోచమ్మ, వాయినాల నిర్మలా పర్శరాములు, వైస్ ఎంపీపీ కాగిత రాజేందర్‌రెడ్డి, ఎంపీటీసీ బచ్చల సాయిమల్లు, ఉప సర్పంచ్ కొండా శ్రీధర్, ఏఎంసీ డైరెక్టర్ మెరుగు కృష్ణ, సీనియర్ నాయకులు పబ్బోజు విజేందర్, మెరుగు శ్రీనివాస్‌గౌడ్, వూడెం గోపాల్‌రెడ్డి, బూరుగు నారాయణగౌడ్, ముత్యం నర్సింహులు, గొల్లపల్లి కిష్టయ్య, సార్ల కిష్టయ్య, ఏర్పుల మహేశ్, వకులాభరణం నర్సయ్య పంతులు, బుడిగె గురువయ్యగౌడ్, నాగమల్ల శ్రీనివాస్, నాగమల్ల సత్యం, పడిగన్నగారి మల్లేశం, జింకల పర్వతాలు, గదరాజు చందు, కోతి విజయ్ పాల్గొన్నారు.



అమ్మవారికి పూజలు చేస్తున్న పోచంపల్లి శ్రీనివాసరెడ్డి

## భద్రకాళీని దర్శించుకున్న ఎమ్మెల్సీ పోచంపల్లి

వరంగల్, అక్టోబర్ 27: నగరంలోని ప్రసిద్ధ భద్రకాళీ అమ్మవారిని ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి శుక్రవారం దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ఘనంగా స్వాగతం పలకగా పూజల తర్వాత ఆలయ మహామండపంలో ఆశీర్వాదం అందజేసి, అమ్మవారి శేషవస్త్రాలు, ప్రసాదాలను అందజేశారు. రాష్ట్ర దివ్యాంగుల అభివృద్ధి సంస్థ చైర్మన్ వాసుదేవరెడ్డి ఉన్నారు.

## బీఆర్ఎస్ జిల్లా ఎన్నికల అధికార ప్రతినిధిగా రవి

జనగామ చౌరస్తా, అక్టోబర్ 27 : బీఆర్ఎస్ జనగామ జిల్లా ఎన్నికల అధికార ప్రతినిధిగా పట్టణ కేంద్రానికి చెందిన రావెల రవిని నియమిస్తూ ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు, జడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాలోని జనగామ, స్టేషన్ ఘన్‌పూర్, పాలకుర్తి అసెంబ్లీ నియోజకవర్గాల ఎన్నికల నిర్వహణపై బీఆర్ఎస్ తరపున ఆయన పర్యవేక్షించనున్నారు. ఈ సందర్భంగా రావెల రవి మాట్లాడుతూ పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని చెప్పారు.



బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు పాగాల నుంచి నియామక ఉత్తర్వులు అందుకుంటున్న రవి